# ప్రేమ

-హృదయ

**SOUJANYA,**

**Chant my life with your love,**

**Greet my future with your friendship.**

**So, tomorrow come in White Saree.**

అప్పటికి ఎన్నిసార్లు చదువుకున్నానో.. అతనెందుకు రాశాడిలా అనే విషయం అర్థం కావడంలేదు! మా పిన్ని పెళ్ళిలో పరిచయమయ్యాడు .. స్నేహితుడయ్యాడు.. ప్రతిరోజూ కాలేజీ కని మా పల్లె నుండి వాళ్ళూరికి వెళ్ళేదాన్ని తనూ రోజూ వచ్చి పలకరించేవాడు.

ఎన్నడూ లేంది నిన్ననే ఓ ఎన్వలప్ ఇచ్చాడు 'ఇంటికి వెళ్ళాక చూడు' అది ఇంటికి వచ్చాక చదివాను.

వైట్ శారీలో రమ్మని రాశాడు. అదేదో సినిమాలోలా ఎందుకు రాశాడో అర్థంకాలేదు.

ఆ రోజంతా ఆ ఉత్తరం గురించీ, అతని గురించీ ఆలోచనలతోనే గడిచింది. అతను చెప్పిన తెల్ల రంగు చీరకట్టు కోవడమేమిటి అన్పించింది.

కానీ ఏ మూలో ఉన్న అభిమానం వల్లేమో వైట్ ఫ్లవర్స్ ఉన్న రోజ్ శారీ కట్టుకుని వెళ్ళాను. క్లాసులో ఉన్నానే కానీ మనసులో ఏదో గుబులు, కాలేజ్ అయిపోయినా రాలేదతను, ఇకరాడేమో!

తెల్లచీరలో రానందుకు ఎక్కడ్నించయినా చూసి వెళ్ళిపోయాడేమో అనుకుని మా ఊరికి వచ్చేశాను.

సాయంత్రం అతనే వచ్చాడు మా ఇంటికి నవ్వుతూ దగ్గరకి వచ్చాడు అతని చూపులు నా చీరపైనే ఉన్నాయి. నేనేదేదో మాట్లాడ్తున్నా అతనికి ఎదురుగా కూచుని. "ఉత్తరం చదివావా" అడిగాడు.

"నీకేమన్నా పిచ్చా! నీకో రోజు క్లాస్ తీసుకుంటాలే" కాస్త గట్టిగానే అన్నాను.

"మరెప్పుడు తీసుకుంటావ్" నవ్వుతూ అడిగాడు!

అరికాలి మంట నెత్తికెక్కి ఏమ్మాట్లాడాలో అర్థంగాక మిన్నకున్నాను.

"ఏరా ఉద్యోగంలో చేరావట! మరి పెళ్ళెప్పుడు?" అడిగింది మా అమ్మ కాఫీ తీసుకువచ్చి ఇస్తూ.

"అమ్మాయింకా పుట్టలేదక్కా! పుట్టినామెకి పెళ్ళయిపోయింది."

అతడి వేపు చురుగ్గా చూశాను ఏంటిలా మాట్లాడ్తున్నాడనీ!

అతనూ నన్నే చూడ్డంతో తల తిప్పుకున్నా.

"అమ్మా పైకెళ్తున్నామే" అమ్మతో చెప్పి మిద్దెపైకి వెళ్ళాకే వచ్చాడతను.

"ఇందాక ఎందుకలా మాట్లాడావ్" అడిగాను పిట్టగోడ కానుకుని సాయం సంధ్యని చూస్తూ.

"ఏం మాట్లాడాను" అడిగాడు.

"అమ్మాయింకా పుట్టలేదు. పుట్టినామెకి పెళ్ళయిందన్నావ్. ఆ మాటలు అంటే నా గురించేగా' ' సీరియస్‌గా అడిగాను.

"అవును. ఆ మాట అంది నీ గురించే.అఫ్‌కోర్స్ నీకు పెళ్ళయింది. కానీ నీవు విడాకులు తీసుకున్నావు. జరిగిపోయిన దాని గురించి నాకనవసరం. నిన్నే రోజు చూశానో ఆరోజు నుండీ నిన్ను అభిమానిస్తున్నాను! కానీ అది నీకు తెలుపలేకపోయాను. నా చదువు పూర్తి కానందుకేనేమో. ఇపుడు నేనీ స్థితిలో ఉండటానికి కారణం కూడా నువ్వు.. నువ్విచ్చిన స్ఫూర్తే! ఓ ఫ్రెండ్‌గా ఉన్న నీవు నా జీవిత భాగస్వామివి అయితే నా అంత అదృష్టవంతుడుండడు. ఈ సమాజం, బంధువులూ ఏమన్నా అనుకోని నువ్వొప్పుకుంటే నిన్ను పెళ్ళిచేసుకోదల్చాను. ఇన్నాళ్ళు ఎలా చెప్పాలా అనుకున్నాను. సమయం వచ్చింది కనుక చెప్తున్నాను. మరి నీ అభిప్రాయం చెప్పు."

ఊహించని విధంగా అతడడిగినదానికి ఏమ్మని చెప్పాలో తెలీక, ఎలా చెప్పాలో అర్థంకాక నేలని చూస్తూ ఉండి పోయాను!

"నా విజయానికి కారణం నువ్వే అనీ, నా జీవిత భాగస్వామిగా నిన్నే కోరుకుంటున్నా... సెక్స్ కోసం అయితే పెళ్ళే చేసుకోనక్కర లేదు... ఎక్కడయినా దొరుకుతుంది! ఇష్టంలేదంటే ఫ్రాంక్‌గా చెప్పేసెయి. ఈ జన్మకు పెళ్ళి యోగం లేదనుకుంటాను!" చెప్పాడతను.

"సారీ" అనేసి వెంటనే అక్కడ ఉండలేక క్రిందికి వచ్చేశాను.

ఇక ఆ తర్వాత అతన్ని చాలా రోజుల వరకూ కలవలేదు. తర్వాత తెలిసింది... వద్దని ఎంతచెప్పినా వినకుండా ఆర్మీలో చేరాడనీ. వద్దన్నా ఎందుకు వెళ్ళాడో నేనూహించాను.

\+ + +

ఎన్నో సంవత్సరాలు గడిచాక ఊహించని విధంగా తానొస్తున్నట్లు నటరాజ్ నుండి టెలిగ్రామ్ వచ్చింది. ఎలా ఉన్నాడో, ఎపుడు ఎన్ని గంటలకు వస్తాడో అని ఎదురుచూస్తూ నిద్రపోయాను!

"ఎపుడొచ్చావురా? అంతా బాగున్నారా!" అన్న అమ్మ మాటల్తో నిద్రపోతున్నదాన్ని లేచిపరుగున బయటకు వచ్చాను.

కానీ అతడి ముందుకు వెళ్ళ లేక ఆగిపోయి వాకిలి చాటునుండి చూశాను.

సోఫాలో కూచున్న వ్యక్తేనా నటరాజ్! అతన్లో ఎంత మార్పు వచ్చింది! మనిషి కాస్తలావుగా.. అవునూ ఏజెంత.. యాభయ్యా? పై చిలుకా?

ముసలి తనం రాబోతున్నట్లు కొన్ని వెంట్రుకలు నెరిశాయి అక్కడక్కడా. వెళ్దామా... వద్దా? పలకరిస్తాడా! ఏమంటాడు.. అసలు నేనేమని పిలవాలి? ఎందుకో అతడి దగ్గరికి వెళ్ళాలంటేనే ఏదోలా అన్పించింది.

పిచ్చి పిచ్చి ఆలోచనల్తో ఉన్న నేను "సౌజన్య ఎక్కడక్కా" అన్న నటరాజ్ ప్రశ్నతో అవతలికి వెళ్ళాను.

అతడి చిరునవ్వుకు నా చిరునవ్వే సమాధాన

అంటున్నాడు.

నాకెందుకో అక్కడుండాలని అన్పించలేదు లేచి వచ్చేశాను.నటరాజ్ పెళ్ళి చేసుకున్నాడంటే మనసులో ఏదో తెలీని బాధ.

జీవితంలో పెళ్ళి చేసుకోను అని చేసుకున్నాడే నిజానికి అక్కడ తెల్సిపో యింది అతనెలాంటివాడో! అయినా అతడు పెళ్ళి చేసుకుంటే నీకేం? కోరి అడిగితే లోకువచేశావ్. నీలాగే జీవితంలో కోర్కెల్ని



మైంది. వెళ్ళి అమ్మ పక్కన కూర్చున్నాను. అతను మాట్లాడ్తూంటే నేను అతని పక్కనున్న అబ్బాయిని గమనించసాగాను. 'నూనుగు మీసాలతో ఉన్నాడు ఆ అబ్బాయి. అతని కొడుకేనేమో! మరి భార్యని పిల్చుకురాలేదే? ఇక్కడికి పిల్చుకు రాకూడదను కున్నాడేమో'' ఆలోచిస్తున్నాను.

''వీడు. మా అబ్బాయే. సృజన్.'' అమ్మ అడిగిందేమో చెప్పాడతను.

'అంటే పెళ్ళయి పోయిందన్న మాట. మరెన్నో చెప్పాడు. నిన్ను తప్ప మరెవర్నీ చేసుకోను. ఈ జన్మకు పెళ్ళి యోగం లేదు అనుకుంటాను అన్నాడు. ఛీ! ఈ మగాళ్ళంతా ఇంతేనేమో!

''ఆర్మీకి రిజైన్ చేశానక్కా. నేనూ, మాఫ్రెండ్ కల్సి బాంబేలో ఓ ఇండస్ట్రీ స్టార్ట్ చేస్తున్నాం. అమ్మా వాళ్ళని పిల్చుకుపోదామని వచ్చాను. రేపే వెళ్తున్నాం'' అమ్మతో

చంపుకుని అతనూ ఉండాలంటే ఎలా? మనసు నిలదీస్తోంది!

అడుగుల శబ్దం విని.. మంచం మీద బోర్లా పడుకుని ఏడుస్తోన్న నేను కళ్ళు తుడుచుకుంటూ చూశాను.

నటరాజ్ లోపలికి వస్తున్నాడు. నే తల తిప్పుకున్నా అతణ్ణి చూడాలన్పించక. నే మాట్లా డ్తానేమోనని కాసేపు చూసి "వెళ్ళొస్తా సౌజన్యా!" అని వెళ్ళిపోయాడు.

బాధతో ఏడుపు ఇంకా ఎక్కువయింది. రూంలోకి వచ్చినవాడు దగ్గరగా వచ్చి మాట్లాడ వచ్చుగా. నేను ముఖం తిప్పుకుంటేనేం. నేనేడుస్తున్నానని తెలిసీ ఎందుకేడుస్తున్నావ్ అని ఓ మాటైనా అనలేదే. అయినా ఎందుకంటార్లే? నేనెవర్నని? ఏమవుతానని? ఏడ్చు కుంటూ అలాగే నిద్రలోకి జారిపోయాను.

లేచేప్పటికి చీకటి పడింది. లేచి వెళ్ళి ఫ్రెష్షయి వచ్చి కూచున్నా నారూంలో కాఫీ తాగుతూకూర్చున్నా. వాకిలి ప్రక్కగా టేబుల్‌పై ఓ కవర్ ఉంది. నటరాజ్ రాశాడది.

నాకు...

నీతో ఎన్నో మాట్లాడాలి, ఏమేమో చెప్పాలి అనుకున్నాను. కానీ ఏమీ మాట్లాడలేనని తెలుసు. అందుకే ముందుగానే ఈ లెటర్ రాసిపెట్టుకున్నాను.

నామీద కోపం కల్గింది కదూ? అసహ్యించు కున్నావు అనుకున్నా... నన్ను చూసి కాదు.. నా కొడుకునుచూసి!

కాని నీకు తెలుసా నేనసలు పెళ్ళే చేసుకోలేదు. ఎపుడో చెప్పాగా నీకు తప్ప నా హృదయంలో ఎవరికీ స్థానం లేదనీ, చేసుకోననీ. మరి ఎలా అనుకున్నావు నేను పెళ్ళి చేసుకున్నాననీ.

నాకు అన్నీ ఉన్నాయి. డబ్బూ, కారూ, బంగ్లా, అమ్మా, నాన్నా అందరూ ఉన్నారు కానీ! నా కంటూ.. నా దగ్గరే ఉండీ కోరుకున్న నువ్వులేవు!

అందుకే అనాధయిన ఈ అబ్బాయిని నా అబ్బాయిగా పెంచుకున్నాను. ఇపుడు బాంబేలో స్థిరవడాలని అనుకున్నాను రేపు పొద్దున్నే వెళ్ళిపోతున్నాను...

ఇక అసలు విషయం అడుగుతాను. ఇప్పటికైనా ఒప్పుకుంటావా నన్ను పెళ్ళి చేసుకోవడానికి!

నవ్వుకో వద్దు 'నటరాజ్‌కు పిచ్చిపోలేదా' అనీ. నా జీవితంలో అనుకున్నవన్నీ సాధించాను. ఒక్క నిన్ను నా దానిగా చేసుకోవడం తప్ప.

ఇపుడు ఈ వయసులో సమాజం గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఇప్పటికైనా నీకు నీవే నాకు నేనే అనకుండా నీకు నేను.. నాకు నీవు అంటావని ఆశిస్తున్నాను. ఎందుకంటే ఈ పాటికి ఒంటరి తనపు బాధ నీకు తెలిసే ఉంటుంది.

నీ అభిప్రాయం రాత్రంతా ఆలోచించి మా ఇంటికి ఫోన్ చేసి చెప్పు. నంబర్ 23746. నీ ఫోన్ కోసం ఎదురుచూస్తూ ఉంటాను.. ఫోన్ రాకపోతే ఇప్పటికీ నీ మనసు మారలేదనుకుని వెళ్ళిపోతాను.

నీ..

నటరాజ్

ఉత్తరం చదవటం పూర్తవగానే టైం చూశాను 'ఏడున్నర'.

అప్పటికే లేట్ అయినట్లుంది. త్వర త్వరగా వెళ్ళా ఫ్రెండ్ ఇంటికి... ఎవరూ ఎత్తడం లేదు ఫోన్ కాసేపటికి ఎవరో ఎత్తారు.

'నటరాజ్ ఉన్నారా' అడిగాను ఆతృతగా.

"లేరండి బయటికి వెళ్ళారు."

ఫోన్ చెయ్యమని ఎక్కడికి వెళ్ళాడబ్బా అనుకుంటూ రాత్రి పది వరకూ ప్రయత్నించాను.

"అయిపోయింది, నా అదృష్టం పోయింది. అందరికీ అదృష్టం అనేది జీవితంలో ఒక్కసారే వస్తుందట. నాకు రెండుసార్లు వచ్చినా నే చేజార విడుచుకున్నాను. ఈ రాత్రికి ఎలాగైనా అతని దగ్గరికి పోదామా అంటే ఒంటరి ఆడదాన్ని. ఫోన్ చేద్దామా అంటే ఎవరు చేసుకోనిస్తారు. ఇప్పటికే పాతిక సార్లయింది. ఇంకెన్నిసార్లు చేయను.

"ఇంటికి వచ్చిన వాడు నాతో అన్ని విషయాలూ మాట్లాడి ఉంటే ఏంపోయేది! ఫోన్ చేయమన్నారు... నాకు ఫోనుందనా! బాధపడ్తూ కళ్ళలో నీళ్ళూరుతుంటే ఇంటికి వచ్చేశాను.

భోంచేద్దురమ్మని అమ్మ పిలుస్తున్నా పలక్కుండా ఆలోచిస్తూ ఉండిపోయాను.

ఎపుడు నిద్రపోయానో లేచేప్పటికి పదికావస్తోంది. లేవాలన్పించలేదు. కానీ బయట్నుంచి ఎవరో మాట్లా డ్తున్నట్లు విన్పిస్తే లేచి వెళ్ళాను. సర్‌ప్రయిజ్... 'నటరాజ్' కన్పించాడు.

అమ్మ 'కాఫీ తెస్తానుండు' అని లోపలికి వెళ్ళింది.

"లెటర్ చదివావా, ఇప్పటికైనా చెప్పు నీ అభిప్రాయం " సూటిగా అడిగాడు.

ఎలా చెప్పను.. ఇంతకు ముందులా' నీకు పిచ్చా' అని మాత్రం అనలేను.

"ఇంటికి వచ్చాక గుర్తొచ్చింది. మీకు ఫోన్ లేదన్న సంగతి. రేపు స్వయంగా వెళ్ళి అడుగుదాంలే అని ఫ్రెండ్స్ పార్టీ ఇస్తుంటే వెళ్ళాను. నువ్వు ఫోన్ చేశావటగా చాలాసార్లు. ఐయామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ ' అన్నాడతను.

"...ప్లీజ్ త్వరగా చెప్పు. నాకు టైంలేదు. అక్క గురించేం ఆలోచించద్దు ఆమె మన కూడా వస్తుం దిలే" అన్నాడు పలక్కుండా ఉన్న నా దగ్గరకు వచ్చి.

ఒక్కుదుటున అతడికి దగ్గరికి జరిగి ఎదపై తలాన్చాను!


-హృదయ
ఇ.నం.25/111, ఎస్.నగర్
నంద్యాల - 518 501.


## పూజాభట్ టెలిఫిలిమ్



ఇటీవలే 23వ ఏట ప్రవేశించిన పూజాభట్‌కి ఈ వయసులోనే నిర్మాతగా మారాలనే కోరిక కలిగింది. కలగడమే ఆలస్యం వెంటనే 'తమన్నా' అనే సినిమా మొదలుపెట్టింది. అయితే ఇది చలన చిత్రం కాదండోయ్, 'టెలిఫిలిం.' ఈ టెలిఫిలింకి దర్శకుడు ఎవరై ఉంటారో ఊహించడం తేలికే. పూజాభట్ తండ్రి మహేష్‌భట్ డైరెక్ట్ చేస్తున్న ఈ టెలిఫిలిం అన్నీ బాగుంటే నవంబర్‌లో టెలికాస్ట్ కావచ్చునట!

పూజా కెరీర్ కూడా 'టీవీ'తోనే మొదలయిందని చెప్పాలి. పూజ నటించిన తొలి చిత్రం 'డాడీ' బయట థియేటర్లలో రిలీజ్ అయినప్పటికీ నిజానికది టెలిఫిలిమే!

మౌర్య.